RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 29 | పేజీలు : 4 | ఆదివారం 2 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## మార్కెట్ల జోరు..
### వారం రోజుల్లో లక్షల కోట్లు ఆర్జించిన దిగ్గజాలు

- గత వారం స్టాక్ మార్కెట్ల ర్యాలీతో భారీగా లాభపడిన దేశీయ కంపెనీలు
- టాప్-10లో 9 కంపెనీల మార్కెట్ విలువ రూ.2.51 లక్షల కోట్లు పెరిగిన వైనం
- బజాజ్ ఫైనాన్స్ అత్యధికంగా లాభపడగా.. హిందుస్థాన్ యూనిలీవర్‌కు నష్టాలు
- దేశంలో అత్యంత విలువైన కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ స్థానం పదిలం



## వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం

- యువతకు ప్రధాని మోదీ పిలుపు
- వికసిత భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా 'నశా ముక్త్ యువ' ప్రారంభం
- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ యువతకు ప్రధాని మోదీ పిలుపు
- 2047 నాటికి వికసిత భారత్ సాధనకు ఆరోగ్యవంతమైన యువత అవసరం
- దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం క్రీడలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైనట్లు వెల్లడించిన ప్రధాని

### విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై
# పైలట్ ప్రాజెక్ట్



- విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ఏపీ, ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు
- ఐఐటీ తిరుపతిలో సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ఫలితంగా కుదిరిన ఎంవోయూలు
- లోకేష్, ఆస్ట్రేలియా మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో సంతకాలు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య బంధం మరింత బలపడింది. క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకుంటూ ఇరుపక్షాలు నాలుగు వ్యూహాత్మక ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నాయి. ఉండవల్లిలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అభివృద్ధి సహాయ మంత్రి జూలియన్ హిల్ హాజరయ్యారు. ఇటీవల మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటన సందర్భంగా అక్కడి సంస్థలతో జరిపిన చర్చలు, ఏపీలో పెట్టుబడులకు ఇచ్చిన ఆహ్వానం ఫలితంగానే ఈ ఒప్పందాలు - మిగతా 3లో




## జంతర్ మంతర్ వేదికగా విధ్వంసానికి
# పాక్ ప్లాన్

- జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న హమిమ్ మండల్ అనే ఉగ్రవాద అనుమానితుడిని తూర్పు బర్ధమాన్ జిల్లాలో అరెస్ట్
- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఇటీవల జరిగిన నిరసనల్లో పోలీసుల వేషధారణలో చొరబడి అల్లర్లు సృష్టించాలనేది ఈ ఉగ్రవాద కుట్ర ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర ముఖ్యమంత్రి కదలికలపై నిఘా ఉంచాలని, రక్షణ లేని ప్రాంతాల వివరాలు సేకరించాలని పాకిస్థాన్ హ్యాండ్లర్లు హమిమ్‌ను ఆదేశించినట్లు వెల్లడి

### రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు
# మరింత బలం

- అదనపు పన్నుల వాటా కేటాయింపు.. కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- ఏపీకి కేంద్రం నుంచి రూ.4,597 కోట్ల అదనపు పన్నుల వాటా విడుదల
- నిధులు కేటాయించినందుకు ప్రధానికి, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- సాధారణ తేదీ కంటే ముందుగానే నిధులు విడుదల చేయడంపై హర్షం
- ఈ సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని వెల్లడి
- కేంద్ర సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతో దోహదపడుతుంది



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అదనపు పన్నుల వాటాను విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో అందిన ఈ ఆర్థిక చేయూత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలాన్ని ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్రం - మిగతా 3లో

## కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా

- సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్
- గత ప్రభుత్వాలు బోనాలను గుర్తించలేదని విమర్శ
- కేసీఆర్ పాలనలోనే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా వచ్చిందన్న మాజీ మంత్రి
- వర్షాలు బాగా పడి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు వెల్లడి





## లష్కర్ బోనాలు ప్రారంభం..

- మహంకాళి ఆలయానికి పోటెత్తిన భక్తులు..
- పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- సికింద్రాబాద్‌లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన లష్కర్ బోనాలు
- ఉజ్జయిని మహంకాళి ఆలయానికి తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు
- ప్రభుత్వం తరఫున తొలి బోనం, పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం
- భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు.. 1500 మందితో భారీ బందోబస్త్
- బోనాల జాతర సందర్భంగా 4వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలు

### ప్రజల పూర్తి మద్దతు, నమ్మకం ఉంటేనే
# రాజకీయాల్లో కొనసాగుతా

- 'నాకు సొంత ఇల్లే లేదు'.. భారీ మెజార్టీ ఇస్తేనే పోటీ చేస్తా
- తాను స్వార్థం కోసం కాకుండా, కేవలం ప్రజల సేవ కోసమే రాజకీయాలు చేస్తున్నా
- రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



**నల్లగొండ**

తెలంగాణ రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గ ప్రజలు తనకు భారీ మెజార్టీతో గెలిపిస్తామని ముందస్తుగా హామీ ఇస్తేనే తాను పోటీకి దిగుతానని ఆయన స్పష్టం చేశారు. ప్రజల పూర్తి మద్దతు, నమ్మకం - మిగతా 3లో

# కొత్త రాజకీయ ఆయుధాలు

- పాదయాత్రల నుంచి పబ్లిక్ సర్వీస్ వరకు...
- మారుతున్న రాజకీయాల కొత్త ఫార్ములా!
- ఒకప్పుడు రాజకీయాల్లో ప్రజల మనసు గెలవాలంటే పాదయాత్రే ప్రధాన ఆయుధంగా ఉండేది
- వేల కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకోవడం ద్వారా నాయకులు తమ రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకునేవారు
- కానీ కాలం మారుతోంది... రాజకీయ కమ్యూనికేషన్ కూడా మారుతోంది




**హైదరాబాద్**

ఒకప్పుడు రాజకీయాల్లో ప్రజల మనసు గెలవాలంటే పాదయాత్రే ప్రధాన ఆయుధంగా ఉండేది. వేల కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకోవడం ద్వారా నాయకులు తమ రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకునేవారు. కానీ కాలం మారుతోంది... రాజకీయ కమ్యూనికేషన్ కూడా మారుతోంది. ఇప్పుడు జాబ్ మేళాలు, మెడికల్ క్యాంపులు, మహిళా సమావేశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ కావడం వంటి కొత్త పద్ధతులు రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. మరి నిజంగానే - మిగతా 3లో

ఆదివారం 2 ఆగస్టు 2026

సీమ వార్త
సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# విద్యా"ధరణి" కి కొండంత పదవి..!!

**దేవాంగ అభ్యుదయ సేవా సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా నిమ్మల విద్యాధరణి ఎన్నిక.**

**ప్రకటించిన.. రాష్ట్ర అధ్యక్షులు త్యాగరాజు, ప్రధాన కార్యదర్శి శివానందం.**



**గోరంట్ల ఆగస్టు 2 సీమ వార్త సాయంత్రం.**

దేవంగా అభ్యుదయ సేవా సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా గోరంట్ల మండల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి ని ఎంపిక చేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు త్యాగరాజు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఆదివారం నియామక పత్రాన్ని ఆమెకు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల విద్యా ధరణి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో సొంత దేవంగా సామాజిక వర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి లకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# అడవి పల్లెలకు సైతం అద్భుత రోడ్లు..!!

**....సంక్షేమంతో పాటు అభివృద్ధే లక్ష్యం**

**.....రూ.4.47 కోట్లతో 11 కి.మీ. రహదారికి భూమిపూజ చేసిన మంత్రి సవిత**

**....ఎన్నికల ప్రచారంలో మాటిచ్చా నిలబెట్టుకుంటున్న....మంత్రి సవిత**











**గోరంట్ల ఆగస్టు 2 సీమ వార్త సాయంత్రం.**

ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, రాష్ట్రంలోని ప్రతి మారుమూల గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సవిత తెలిపారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలో గోరంట్ల లోని కదిరి మెయిన్ రోడ్ నుండి కొలింపల్లి గ్రామం వరకు 9 గ్రామాల మీదుగా సుమారు 11 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.4.47 కోట్ల వ్యయంతో భూమిపూజ కార్యక్రమం నిర్వహించిన మంత్రి సవిత. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ సాస్కీ నిధులతో రూ.20 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. అలాగే గోరంట్ల మండలంలో సుమారు రూ.13 కోట్ల వ్యయంతో పలు రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ ట్యాంకుల నిర్మాణం కూడా చేపడుతున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం మాత్రం సంక్షేమంతో పాటు సమగ్ర అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సవిత అన్నారు. త్వరలో కొత్త పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు అర్హులందరికీ గృహాల కల్పన దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు బస్సు ఛార్జీలు పెంచారని, అయితే కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. తాగునీటి సమస్యల పరిష్కారంతో పాటు సాగునీటి సౌకర్యాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని, కాలువల మరమ్మతులు, ఇరిగేషన్ పనులను వేగవంతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. కూటమి నాయకులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వివరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. అదే సమయంలో గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన పనులు, ప్రస్తుత ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి ప్రజలు మరోసారి మద్దతు ఇవ్వాలని మంత్రి సవిత కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాల దూరానికై... ప్రతిజ్ఞ చేద్దాం..!!

**......మత్తు రహిత యువతే వికసిత్ భారతానికి బలం.**

**......నషా ముక్త్ యువ్ ఫర్ వికసిత్ భారత్'కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత**

**.... బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో గోరంట్లలో నాశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు.**







**గోరంట్ల, ఆగస్టు 2: సీమ వార్త సాయంత్రం**

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో గోరంట్ల వాసవీ కళ్యాణ మండపంలో నిర్వహించిన "నషా ముక్త్ యువ్ ఫర్ వికసిత్ భారత్" మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీమతి సవితమ్మ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, దేశాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ జాతీయ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ అనే సామాజిక మహమ్మారి నుంచి యువతను కాపాడటం కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం అందరి ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు, క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు నిర్వహించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన ర్యాలీలు, చర్చా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం మంత్రి సవితమ్మ గారు విద్యార్థులతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండడంతో పాటు, వాటి వినియోగాన్ని అరికట్టేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నిర్వహించగా, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు,, విద్యార్థులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# భోగాపురం క్రెడిట్ మాదే..!!





**....టెంకాయ కొట్టింది మేమే... గుమ్మడి కాయ తో దిష్టి తీసింది మేమే.**

**......రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**...... జగనవన్నీ దౌర్భాగ్యపు క్రెడిట్ లే... హంతకులను పరామర్శించే క్రెడిట్ ఆయనదే.**

**.....రప్పా రప్పా నరకడం క్రెడిట్ వైసీపీదే...మాది అభివృద్ధి క్రెడిట్.**

**.....క్రెడిట్ చోరీలకు కేరాఫ్ అడ్రాస్ జగన్.**

**.....బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం : మంత్రి సవిత.**

**......పెనుకొండలో ఎంజేపీ గురుకుల పాఠశాల ప్రారంభం**

**పెనుకొండ ఆగస్టు 2 సీమ వార్త సాయంత్రం.**

'హంతకులను పరామర్శించడం జగన్ క్రెడిట్... రప్పా రప్పా నరకడం వైసీపీ క్రెడిట్... విధ్వంసం వాళ్ల క్రెడిట్... ఆ క్రెడిట్ మాకు అవసరం లేదు... మా క్రెడిట్ అభివృద్ధి... అదే మాకు చాలు' రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. పేదోడి కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూసేసిన దౌర్భాగ్యపు క్రెడిట్ ఎవరికీ అక్కర్లేదన్నారు. బోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి టెంకాయ కొట్టేంది తామే... ప్రారంభోత్సవ గుమ్మడి కొట్టింది తామేనని స్పష్టంచేశారు. విద్యతోనే బీసీలకు అందలమని నమ్మిన ప్రభుత్వం తమదని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకులాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ గురుకులాల్లో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, రక్షణ కల్పిస్తూ బీసీలు ఉన్నత విద్య చదివే ప్రోత్సహిస్తున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలో ఆదివారం మహ్మాత్మా జ్యోతిరావు పూలే - మిగతా3లో



# ఇంటింటికి కూటమి ప్రభుత్వం -- సంక్షేమ విజయాలు

**...పాల్గొన్న....బద్వేలు టీడీపీ ఇన్చార్జి సూర్యనారాయణ రెడ్డి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు హరిప్రసాద్**

**బద్వేల్ ఆగస్టు 02 సీమవార్త. సాయంత్రం.** ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు, అలాగే బద్వేలు నియోజకవర్గంలో అమలవుతున్న అభివృద్ధి పనులపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అందించిన ఫలితాలను ప్రజలకు నేరుగా తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా జరిగాయని, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ, ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందన్నారు. అదే సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేలా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందిస్తున్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని



పేర్కొన్నారు. బద్వేలు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని, తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సాధికార సమితి సభ్యులు, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనాల సమర్పణ లో... ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

**బద్వేల్ ఆగస్టు 02 సీమవార్త. సాయంత్రం.** కాశినాయన మండలం ఇటుకలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పాశం వారి పల్లెలో పోలేరమ్మ అమ్మవారి మొక్కుబడి సందర్భంగా నిర్వహించిన బోనాల సమర్పణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ఉపాధ్యక్షులు బూసి వెంకట శేషయ్య చిన్నాయన చిన్న పుల్లయ్య ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాల సమర్పణ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్న పుల్లయ్య గారు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి కి పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామం సుఖశాంతులు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, భక్తులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింధూర రెడ్డికి జన్మదిన కానుకగా... సింధూర సేవలు.

**.....నల్ల మాడలో ఘనంగా సింధూర రెడ్డి జన్మదిన వేడుకలు.**

**....పాల్గొన్న రాష్ట్రగిరిజన సలహా మండలి సభ్యులు సభావత్ సోమ్లా నాయక్, మండల కన్వీనర్ మైలే శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు**

**నల్లమాడ ఆగస్టు 02 సీమ వార్త సాయంత్రం.** ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు శ్రీ సభావత్ సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ మైలే శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు సమన్వయంతో పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి జన్మదిన వేడుకలను నల్లమాడ మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. నల్లమాడ బస్టాండ్ సర్కిల్లో తెలుగుదేశం పార్టీ--బీజేపీ-- జనసేన కూటమి నాయకులు,





కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో తెలుగుదేశం నాయకులు హాస్పటల్ సిబ్బంది కలిసి రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే లే శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, సలాం ఖాన్ ,మండల ప్రధాన కార్యదర్శి పుట్ల రవీంద్ర, బాబా వలి, కొట్లో మంజూ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, రమణారెడ్డి, ఎక్స్ సర్పంచ్ చెంద్రాయుడు, అబ్బాస్ ఖాన్, అరవింద్ బాబు, ఆర్ వి రమణ, లక్ష్మీపతి, మణి కుమారి, ఎస్ కేశవరెడ్డి, ఈసీ ఆదినారాయణ, సి మునిస్వామి, డీలర్లు ఎం శంకర, వై నరసింహులు, టి చంద్రశేఖర్ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, బి రమేష్ , సురేందర్ రెడ్డి, ఎం నరసింహులు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోరంట్ల ఉర్దూ హై స్కూల్ లో....టెట్ పై ఒక రోజు శిక్షణ



**గోరంట్ల ఆగస్టు 02 సీమ వార్త సాయంత్రం.** టెట్లో పాల్గొనే ఉపాధ్యాయుల కోసం ఒక రోజు శిక్షణను బుక్కపట్నం డైట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ మున్నయ్య శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా టెట్ సంబంధించి సమగ్ర సమాచారం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉదయం 10గంటలకు నుండి మధ్యాహ్నం 2.30 నిమిషాల వరకు శిక్షణను ఉపాధ్యాయులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను గోరంట్ల మండల ఏపీటీఎఫ్ శాఖ నిర్వహించింది

## ఒంటిమిట్ట పాదయాత్ర కు జండా ఊపిన గుర్రంపాటి

**బద్వేల్ ఆగస్టు 02 సీమావార్త. సాయంత్రం.** బద్వేల్ మున్సిపాలిటీ జంబవంత నగర్ కోదండ రామాలయం కాలనీవాసులు ఒంటిమిట్టకు 40 మందితో కలిసి పాదయాత్రకు బయలుదేరారు, ముందుగా టిడిపి పట్టణ అధ్యక్షులు గౌరవ గుర్రంపాటి వెంగల్రెడ్డి చేతుల మీదుగా జండా ఉప్పి



పాదయాత్రను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పలువురు ఆర్ఎస్ఎస్ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గుర్రంపాటి వెంగల్ రెడ్డి గారిని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక శాలువతో సత్కరించి వారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## అభివృద్ధికై....సీసీ రోడ్డు కు భూమి పూజలు

**.....ప్రారంభించిన టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు బాలిశెట్టి హరిప్రసాద్,టీడీపీ ఇంచార్జ్ సూర్యనారాయణ...**



**బద్వేల్ ఆగస్టు 02 సీమవార్త. సాయంత్రం.** ని బద్వేల్ నియోజకవర్గం 16వ వార్డు సుమిత్రానగర్ లో లకిడి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో గౌరవనీయులు బద్వేల్ ఇంచార్జ్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి నేతృత్వంలో,టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు బాలిశెట్టి హరిప్రసాద్, బద్వేలు మున్సిపాలిటీ టిడిపి మాజీ అధ్యక్షులు డా.కొంకుల రాంబాబు పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారం పాటు సీసీ రోడ్డు శంకుస్థాపన ప్రారంభించారు మరియు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, ఆ పథకాల లబ్ధి వారికి అందుతున్న తీరును తెలుసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ తమ పూర్తి మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవహారాల శాఖ రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ మురళీకృష్ణ,ఓబుళాపురం.రాజశేఖర్,బలిజసంఘం అధ్యక్షుడు సింగంశెట్టి. వెంకట సుబ్బయ్య,కొంకుల.వెంకటరమణ, కొంకుల. రామకృష్ణ, చెరుకూరి.రవికుమార్, కొమ్మిశెట్టి.సుబ్బన్న, యువనాయకులు కొంకుల.రవి,సీమాంక్ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ భాషా,లక్ష్మీదేవి,కృష్ణారెడ్డి,తరుణ,ప్రమోద్ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలదపల్లిలో ఇంటింటికి టిడిపి ద్వారా ప్రచారం

**అమరాపురం ఆగస్టు2 సీమవార్త సాయంత్రం** మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జడ్పిటిసి పి.ఆర్ నరసింహమూర్తి,టీడీపీ కన్వీనర్ యంజారప్ప, మాజీ సర్పంచులు చంద్రప్ప,పాండురంగప్ప,



ఫీల్డ్ అసిస్టెంట్ ముద్దరాజు లు పాల్గొని టిడిపి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రికలను ప్రజలకు ప్రతి ఇంటికి వెళ్లి అందజేశారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ల ఆదేశాల మేరకు 45 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రతి ఇంటికి కూడా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేసినట్లు వారు వివరించారు. సీనియర్ టిడిపి నాయకులు శివన్న, వడ్డే రమేష్, వడ్డే గోపాలప్ప, సిద్ధప్ప, శ్రీనివాస్, శివకుమార్,కుమార్, త్యారప్ప తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో నాయకుడు మృతి



**అమరాపురం ఆగస్టు 2 సీమ వార్త సాయంత్రం** అమరాపురం మండలం మద్దనకుంట గ్రామానికి చెందిన ముర్కణ్ణప్ప గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఈ విషయంతెలిసిన వెంటనే మండల సింగల్ విండో అధ్యక్షులు గణేష్ మద్దనకుంట గ్రామానికి వెళ్ళి మృతి చెందిన ముర్కణ్ణప్ప భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇస్తూ మనోధైర్యం కల్పించారు. ఈ సంతాప కార్యక్రమంలో మండల డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, టిడిపి నాయకులు ఈరలింగప్ప, గ్రామస్తులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి.

**పెనుకొండ ఆగస్టు 2సీమవార్త సాయంత్రం.** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన నడిపి వెంటేశు లు(50) రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చేందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు తిమ్మాపురం గ్రామ సమీపంలో మృతుడు వెంకటేశులు రోడ్డు పక్కన తెల్లవారు జామున 5 గంటల సమయంలో నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు



నమోదు చేసుకున్నారు. అనంతరం మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య లక్ష్మీదేవి, కుమారులు మురళి,నరసింహులు ఉన్నారన్నారు.

## నేడు వైఎస్ఆర్సిపి కార్యకర్తల అత్యవసర సమావేశం

**మడకశిర ఆగస్టు 2 సీమ వార్త సాయంత్రం** మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మడకశిర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ?3,000 అమలు చేయాలని, అలాగే డీఎస్సీలో జరిగిన అక్రమాలపై రౌండ్ టేబుల్ సమావేశం



పట్టణంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని పట్టణ కన్వీనర్ ఓం కుమార్ తెలిపారు. పట్టణంలోని వార్డు అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు, జగనన్న వీరాభిమానులు, విద్యార్థి మరియు యువజన విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## రైతు పై దాడి చేసి పశువును వాహనంలో దొంగలించుకొని వెళ్లిన గుర్తుతెలియని దుండగులు

**రైతుపై దాడి చేసిన గుర్తుతెలియని దుండగులు**

**మడకశిర ఆగస్ట్ 2 సీమ వార్త సాయంత్రం** పట్టణంలోని ఆదిరెడ్డి పాలెం లో నివసిస్తున్న హనుమంత గౌడ్ అనే రైతు ఆదివారం తెల్లవారుజామున నాలుగున్నర గంటల సమయంలో గుర్తు తెలియని వాహనంలో గుర్తు తెలియని దుండగులు హనుమంత గౌడ్ పైన దాడి చేసి ఒక పశువును వాహనంలోకి ఎక్కించుకొని మడకశిర పట్టణం వైపు వెళ్లినట్లు ఆ రైతు హనుమంత గౌడ్ సమాచారం తెలిపారు . రైతుపై దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది .

## తాడి నాగమ్మ ఆలయ అభివృద్ధికి 50వేల 116 రూపాయలు విరాళం

**మడకశిర ఆగస్టు 2 సీమ వార్త సాయంత్రం** మండల పరిధిలోని గుర్రపు కొండ గ్రామంలో నిర్మిస్తున్న తాడి నాగమ్మ ఆలయ అభివృద్ధికి తమ వంతుగా గ్రామానికి చెందిన దొడ్డన్న గారి రంగప్ప కుటుంబ సభ్యులు 50వేల 116 రూపాయలు విరాళ మందించారు. గ్రామ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని దానిలోని భాగంగానే ఈ



విరాళాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీలర్ డి రంగప్ప, కుటుంబ సభ్యులు డి పాండురంగప్ప, డి రాజన్న, డి రంగనాథ్, డి మంజునాథ్, మంజమ్మ, నాగేంద్ర తదితరులు ఉన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881